
పామూరులో సరస్వతీదేవిగా వాసవీమాత.


కనిగిరి సాయిబాబా గుడిలో లలిత త్రిపుర సుందరదేవిగా


జమ్ములపాలెంలో సరస్వతి దేవిగా..


భైరవకోనలో దుర్గాదేవి, భైరవేశ్వరుని ఆలయాల్లో పూజల్లో పాల్గొన్న భక్తులు

సరస్వతి నమస్తుభ్యం

పామూరు: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు వాసవీకన్యకా పరమేశ్వరీ అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణా దేవిగా కొలువుదీరారు.

సీఎస్‌పురం (పామూరు): దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో శనివారం 7వరోజు శ్రీత్రిముఖ దుర్గాదేవి అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో త్రిముఖదుర్గాదేవి, కాలభైరవేశ్వర ఆలయాల్లో పూజలు నిర్వహించారు. సీఎస్‌పురంలోని చంద్రమౌళీశ్వర ఆలయంలో కామాక్షి అమ్మవారు చండీదేవిగా, పెద్దమ్మ ఆలయంలో పెద్దమ్మ అమ్మవారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కనిగిరి రూరల్: దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. స్థానిక సాయిబాబా గుడిలో అమ్మవారు లలిత త్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కల్యాణం నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి దేవస్థానం, కనక దుర్గమ్మ గుడి, దొంతులమ్మ తల్లి గుడి, శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాల్లో విశిష్ట పూజలు చేశారు. నందనమారెళ్లలో బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.

టంగుటూరు: జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన వల్లూరమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడో రోజున లలితా త్రిపుర సుందరి దేవిగా వల్లూరమ్మ భక్తులకి దర్శనం ఇచ్చారు. జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశివిశ్వేశ్వర ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవిగా కనిపించారు.


సీఎస్‌పురంలో చండీదేవిగా కామాక్షి అమ్మవారు


సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు


లలిత త్రిపురసుందరీదేవి అలంకరణలో చెట్టు మహాలక్ష్మమ్మ


వల్లూరులో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా..


కె.బిట్రగుంటలో దుర్గాదేవిగా..

ఆర్బీకేలు రైతులకు దేవాలయాలు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆర్బీకేలు రైతుల పాలిట దేవాలయాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు – 4వ సచివాలయ పరిధిలోని ఆర్బీకే –4 శనివారం వరికూటి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైతులకు ఏ అవసరమున్నా ఆర్బీకేలో ఎప్పుడూ సంబంధిత అధికారులు ఉండి వారి సమస్యలకు పరిష్కారాలు చూపుతూ నాణ్యమైన పంట దిగుబడికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నారు. చింతపల్లి హరిబాబు, మల్లవరపు రాఘవరెడ్డి, పుట్టా వెంకట్రావు, జయరామిరెడ్డి, మేదరమిట్ల భరత్‌రెడ్డి, సూదనగుంట వెంకటస్వామి, కొమ్ము సురేంద్ర, రామకృష్ణ, పేరూరి కమలాకర్, పీఆర్ డీఈ రవికుమార్, జేఈ శ్రీహరి, వ్యవసాయాధికారి స్వర్ణలత పాల్గొన్నారు.


ఆర్బీకే ప్రారంభిస్తున్న వరికూటి అశోక్‌బాబు

పుస్తక పఠనంతో మంచి భవిత

కొండపి (సింగరాయకొండ): పుస్తక పఠనం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తోందని పంచాయతీ రాజ్ రిసోర్స్‌పర్సన్ టి. అశోక్‌కుమార్ అన్నారు. కొండపి గ్రంథాలయంలో పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు.

టంగుటూరు: పుస్తక పఠనంతో జ్ఞానం పొందవచ్చునని గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధనరాజు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో దసరా సెలవుల్లో భాగం శనివారం చదవటం నాకిష్టం నిర్వహించారు.

క్లుప్తంగా

విద్యుత్ సమస్యకు పరిష్కారం

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెంలో సుమారు 12 లక్షల రూపాయలతో దెబ్బతిన్న కరెంటు స్తంభాలను మార్చడంతో పాటు అవసరమైన చోట సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫాంలు ఏర్పాటు చేసి విద్యుత్ కండక్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ తెలిపారు. ఊళ్లపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలను శనివారం సర్పంచ్ కుమారుడు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు పాకనాటి సుబ్బారెడ్డి పర్యవేక్షించారు. సమస్య తెలుసుకున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కృషితో సమస్య పరిష్కారమైందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

పశుపోషణపై అవగాహన అవసరం

సీఎస్‌పురం (పామూరు): పశుపోషణపై పోషకులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగిఉండాలని పశుసంవర్ధకశాఖ వీఏఎస్ డాక్టర్ మునీర్ అన్నారు. మండలంలోని కోవిలంపాడు ఆర్బీకేలో శనివారం సర్పంచ్ షేక్.ఖాదర్‌బీ అధ్యక్షతన పశువిజ్ఞానబడి నిర్వహించారు. ప్రభుత్వం పశుపోషకులకు తగినంత చేయూతనిస్తోందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్.బజాజ్‌బుజ్జి, ఆర్బీకే సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పామూరు: మండలంలోని కమ్మవారిపాలెంలో జీజీఎంపీ నిధులు రూ.20 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్ల పనులను శనివారం పార్టీ మండల అధ్యక్షుడు హుసేన్‌రెడ్డి, ఎంపీటీసీ పోలినేని శ్రీనులు ప్రారంభించారు. పువ్వాడి రాంబాబు, జి.విజయభాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, రవికిరణ్‌శర్మ, ఆవుల రామక్రిష్ణ, గుంజి రవీంద్ర, సచివాలయ కన్వీనర్ పోలినేని మహేష్, పి.శ్రీను, పాతరపల్లి వెంకటయ్య, దుద్దుకూరి క్రిష్ణ, ఖాదర్‌బాషా, నీరుకట్టు హరిబాబు, చింతం బాలిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలి


ర్యాలీలో ఎస్సై, పోలీసు సిబ్బంది

కనిగిరి రూరల్: శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజా శ్రేయస్సు కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంస్థలు ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాధవరావు మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది వీర జవాన్లు ప్రాణాలర్పించారని కొనియాడారు.

పోలీసు త్యాగాలు మరువలేనివి

సింగరాయకొండ: దేశభద్రతలో పోలీసుల త్యాగాలు మరువలేనివని ఎస్సై టి. శ్రీరామ్ అన్నారు. శనివారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. టంగుటూరు, జరుగుమల్లి ఎస్సైలు షేక్ ఖాదర్ బాషా, వి. వెంకటేశ్వరరావు, ఏఎస్సైలు షేక్ మహబూబ్ బాషా, షేక్ మహబూబ్ బేగ్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్ష

కనిగిరి రూరల్: పేదలకు వైద్యాన్ని చేరువ చేసి, వారి జీవితాలకు రక్షణ, భరోసా కల్పించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని చేపట్టారని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. పట్టణంలోని 8వ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రకాశం, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానాఖాల్, కమిషనర్ నారాయణరావులు ప్రారంభించారు. 13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదన్నారు. కౌన్సిలర్ దాసరి మురళీ, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖాజా, కన్వీనర్ ఎస్‌కే ప్యారీజాన్, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, మన్సూర్, మున్నా, సచివాలయ అడ్మిన్ క్వీనిగోనా, ఏఎన్‌ఎం జీ దయమ్మ, సచివాలయ, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 285 మందికి వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ప్రజారోగ్య పరిరక్షణే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ కస్తూరిరెడ్డిలు అన్నారు. మండలంలోని చాకిరాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను ఎంపీపీ, జడ్పీటీసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా లూకా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద వర్గాలకు రక్షణగా నిలుస్తోందన్నారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఈఓఆర్‌డీ ఓ అన్నమ్మ, కార్యదర్శి అఫీరా బేగం, వైద్య సిబ్బంది ఎంవీ భాస్కర్‌రావు, జిలాని, బాలుడు, శ్రీను, నాయకులు పోలక సిద్దారెడ్డి, మహేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చాకిరాలలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల నిర్వహణ గ్రామీణులకు వరం లాంటివని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిలంకూరు జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం సర్పంచ్‌లు మలినేని శ్రీను, బద్దిపూడి శారమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. మాజీవైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ పిడికిటి సుబ్బరత్తమ్మ, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కోడూరి రామసుబ్బారెడ్డి, మలినేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాగు, వంక భూముల్లో లే అవుట్ తొలగింపు


పామూరులో భూఆక్రమణలను తొలగిస్తున్న జేసీబీలు

పామూరు: ప్రభుత్వ, వాగు, వంకపోరంబోకు భూములను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఆవుల సురేష్ అన్నారు. స్థానిక సీఎస్‌పురంరోడ్డులో సర్వేనంబర్ 224/1 లోని గ్రామ పంచాయతీకి చెందిన వాగు, వంక పోరంబోకు భూమి 37 సెంట్ల స్థలాన్ని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి పక్కనే ఉన్న తన లేఅవుట్‌లో కలుపుకున్నారని పంచాయతీ భూమిని తమకు అప్పగించాలని పంచాయతీ కార్యదర్శి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై పంచాయతీ వారు ఆక్రమణదారునికి నోటీసు ఇచ్చినా స్పందన లేకపోవడంతో శనివారం తహసీల్దార్ ఆవుల సురేష్, ఎస్సై కే.సురేష్‌యాదవ్, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో లేఅవుట్‌లో ఆక్రమించి ఉన్న 37 సెంట్ల విలువైన స్థలాన్ని హద్దులు చెరిపి, రోడ్లను చదును చేసి స్వాధీనం చేసుకున్నారు. పీఎస్‌లు క్రిష్ణమూర్తి, రజనీకాంత్, ఆర్ఐ. మల్లికార్జునరావు, మండల సర్వేయర్ స్నేహ, వీఆర్‌ఓలు రఫి అహ్మద్, ఖాజారఫి, శ్రీను, శివశంకర్, కోటయ్య, ఏఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

పీసీపల్లి: మండలంలోని ఉపాధి హామీ పథకంలో 2022–23 కింద జరిగిన పనులపై శనివారం సామాజిక తనిఖీ జరిగింది. గత కొన్ని రోజుల గ్రామాల్లో జరిగిన విచారణ అనంతరం సమగ్ర నివేదికపై శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సమావేశం నిర్వహించారు. 2022–23 వ సంవత్సరంలో దాదాపు రూ. 13,20,26,225 పనులు జరిగినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఎక్కడా నాటిన మొక్కలు పెరిగినట్లు లేవని, అలాగే కొన్ని గ్రామాల్లో పనులపై కొలతలపై తారతమ్యాలు ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో పీడీ సేనారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఏపీఓ సుబ్బారావు, ఎస్ఆర్‌బీ సుబ్బారావు, అంబుడ్స్‌మెన్ ఝాన్సీ ఉన్నారు.


ఇంట్లో చోరీపై కేసు నమోదు

ముండ్లమూరు: మండలంలోని ఈదర గ్రామానికి చెందిన కాలవ ఆరోగ్యం ఇంట్లో చోరీ జరిగింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. తన కుమార్తె గ్రామమైన బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెంకు వెళ్లింది. తిరిగి వచ్చి ఇంటి తలుపుతీసి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడేసి ఉన్నాయి. ట్రంకుపెట్టె తాళం, బియ్యపు డ్రమ్ము తాళం తీసి ఉంది. అందులో ఉంచిన పదివేల రూపాయల నగదు, రెండు గ్రాముల ఉంగరం, టీవీ, మిక్సీ కనిపించలేదని ఫిర్యాదు చేసింది.

సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఒంగోలు పీవీఆర్ బాయ్స్ స్కూల్లో 28 నుంచి 30 వరకు జరిగే 67వ అండర్ – 17 రాష్ట్ర స్థాయి బాలబాలికల సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ పోస్టర్ శనివారం ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, మేదరమిట్ల భరత్‌రెడ్డి, తుల్లిబిల్లి అశోక్‌బాబు, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, మేడికొండ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణలో పటిష్ట నిఘా ఉండాలి


మాట్లాడుతున్న జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్

కనిగిరి రూరల్: అడవుల సంరక్షణలో అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంగా బాధ్యతగా పని చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి జి.శ్రీనివాస్ అన్నారు. స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో కనిగిరి, బేస్తవారిపేట అటవీరేంజ్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అటవీ శాఖాధికారి రామిరెడ్డి, డీఆర్‌ఓ తులసిరాం, రెడ్యా నాయక్, వెంకట సుబ్బయ్య, ఫారెస్ట్ బీట్ అధికారులు పాల్గొన్నారు.